# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!






### కుట్రల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తాం

కాంగ్రెస్ హయాంలో కరెంటు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అడపాదడపా వచ్చే కరెంట్‌కు నారు మడే ఎండిపోయేది. వచ్చిపోయే కరెంట్‌కు కారుకు పుట్టెడు గింజలు కూడా పండకపోయేవి. అప్పటి కరెంటు పరిస్థితులు యాదికొస్తే కండ్లల్ల నీళ్లు తిరుగుతై. కేసీఆర్ సారు పుణ్యమా అని ఇప్పుడు దినమంతా కరెంట్ వస్తుంది. ఇరాం లేకుండా మోటర్లు పోస్తున్నయ్. పదేండ్ల సంది దండిగా వడ్లు పండుతున్నాయి. అప్పులన్నీ తీరి కొంత ఆర్థికంగా బలోపేతమయ్యాం. ఇప్పుడు కాంగ్రెసోళ్లు తాము అధికారంలోకి వస్తే 3 గంటలు కరెంట్ ఇస్తామని చెబుతుండడంతో ఎనుకటి రోజుల యాదికొస్తున్నయ్. రైతులను ఆగం జేసేందుకు కుట్ర పన్నుతున్న కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతాం. 24గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్‌కు అండగా నిలుస్తాం.

–సామల సత్తయ్య, పాముకుంట, రాజాపేట



స్వరాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ అందుతున్నది. దాంతో రైతులు ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగు చేసుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా నాలుగైదు గంటల కరెంట్, రాత్రి పూట పొలాల్లో పడిగాపులు, ఎరువులు, విత్తనాల బాధలు, ధాన్యం కొనుగోళ్ల కష్టాలు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో రైతుల జీవితాల్లో నిప్పులు పోసేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకున్నది. 24 గంటల కరెంట్ అవసరం లేదని, 10 హెచ్‌పీ మోటర్లు కొనుక్కుంటే 3 గంటలు చాలని అంటున్నది. దీనిపై రైతులు భగ్గుమంటున్నారు. 10 హెచ్‌పీ మోటర్లకు అయ్యే ఖర్చు ఎవడిస్తడని నిలదీస్తున్నారు. నాడు కాంగ్రెస్ పాలనలో రాత్రిపూట కరెంటు కోసం పడిగాపులు కాసి కరెంట్ షాక్, పాము, తేలు కాట్లతో ఎంతో మంది రైతులు చనిపోయిన ఘటనలు ఇంకా మర్చిపోలేదని దుమ్మెత్తిపోస్తున్నారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ను కచ్చితంగా ఓడిస్తామని స్పష్టం చేస్తున్నారు.

– యాదాద్రి భువనగిరి, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)

# 10 హెచ్‌పీ మోటర్లకు పైసలెవడిస్తడు..?

## కాంగ్రెస్ కుట్రలపై భగ్గుమంటున్న రైతులు

### కాంగ్రెస్‌ది రైతులను ముంచే కుట్ర

కాంగ్రెసోళ్లు వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతుండ్రు. రైతులను ఆగం చేసేందుకు కుట్ర చేస్తున్నరు. 3 గంటల కరెంట్‌తో ఎకరం పొలం కూడా పారదు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుంతో తెల్వక పోయేది. ఇప్పుడు స్వరాష్ట్రంలో ఆ సమస్య లేదు. సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తుండడంతో రంది లేకుండా పోయింది. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెబుతున్నరు. అది ఎలా సాధ్యమవుతుంది? 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే ఖర్చుతో కూడిన పని. ఆ ఖర్చంతా ఎవరు భరించాలి? కాంగ్రెస్‌కి ఓటు వేసి కరెంటు కష్టాలను కొనితెచ్చుకోవద్దు. వ్యవసాయం పండుగలా సాగేందుకు సహకరిస్తున్న ప్రభుత్వానికి మద్దతిద్దాం.

–పల్లా భాస్కర్‌రెడ్డి, రైతు, దిలావర్‌పూర్, మోటకొండూర్



### 3 గంటల కరెంటుతో కారుచీకట్లే..



ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి అందిస్తున్న 24 గంటల కరెంటు చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు సోయి తప్పి మాట్లాడుతున్నారు. రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3 గంటల కరెంటు సరిపోతదంటున్నాడు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అంటాడు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ 5 గంటలిస్తే మస్తంటాడు. కాంగ్రెస్ నాయకులకు పదవులపై ధ్యాస తప్ప వ్యవసాయంపై అవగాహన లేదు. పదవులు పొందాలని వ్యామోహంతో కరెంటు గురించి తెలుసుకోకుండా సోయిలేని మాటలు మాట్లాడుతుండ్రు. మళ్లీ కరెంటు కష్టాలు తెచ్చి రైతులను కారుచీకట్లో ఉంచాలని చూస్తుండ్రు. దేశంలో సీఎం కేసీఆర తప్ప 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చే సీఎం ఎవరూ లేరు. అది కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది.

–యెంపల్ల భానుచందర్‌రెడ్డి, రైతు, భువనగిరి

### కరెంటు కోతలు తప్పవు

సీఎం కేసీఆర్ సారు దినమంతా ఇరాం లేకుండా కరెంట్ ఇస్తుండు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాకే వ్యవసాయం బాగుపడ్డది. పదేండ్ల నుంచి అప్పులు లేకుండా నిమ్మలంగా బతుకుతున్నం. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంట్ చాలనడం వారి మూర్ఖత్వమే. 3గంటల కరెంటుతో మొదటి దొయ్య కూడా పారదు. మళ్లీ ఎనుకటి రోజులే వస్తాయి. ఎవుసరం గురించి తెలియని కాంగ్రెసోళ్ల మాటలు వింటే రైతుల బతుకు ఆగం కావాల్సిందే. రైతుల సంక్షేమం కోరే సీఎం కేసీఆర్‌కే రైతులంతా మద్దతు తెలుపాలి. నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు తాను కేసీఆర్ వెంటే ఉంటా.

–బి.మల్లేశం, బొందుగుల, రాజాపేట



### 3 గంటల కరెంటుతో 3 గుంటలు కూడా పారదు

నాకు 4 ఎకరాల పొలం ఉంది. గతంలో కాంగ్రెస్ పాలనలో వచ్చీరాని కరెంటుతో ఎకరం కూడా పారేది కాదు. ఇప్పుడుఉ రేవంత్‌రెడ్డి మళ్లీ వ్యవసాయానికి 3గంటల కరెంట్ చాలని మాట్లాడుతుండు. ఆయనకు వ్యవసాయంపై ఏమాత్రం అవగాహన లేకనే అలా మాట్లాడుతుండు. 3 గంటల కరెంటుతో 3 గుంటల పొలం కూడా పారదు. కేసీఆర్ సీఎం అయ్యాక 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తుండు. ఇప్పుడు 4 ఎకరాల పొలం పారుతుంది. పంట బాగా పండుతుంది. సంతోషంగా ఉన్నాం. మళ్లీ కాంగ్రెస్ నాయకులు వచ్చి మాయమాటలు నమ్మి మోసపోలేం.

–మాడావత్ మంగ్తా, బీల్యాతండా, తుర్కపల్లి



### మళ్లీ బావుల దగ్గర జాగారాలే..



కాంగ్రెసోళ్ల పాలనలో కరెంట్ కష్టాలను కండ్లారా చూసినం. అప్పట్లో కరెంట్ ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోయేదో ఎవరికీ తెలియదు. దీనికితోడు మోటర్లు కాలిపోయేవి, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవి. కరెంటు కోసం రాత్రిళ్లు బావుల దగ్గర పడుకోవాల్సి వచ్చేది. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ ఇస్తున్న 24గంటల ఇస్తున్న కరెంట్ వల్ల సంతోషంగా ఉన్నాం. మాకు వీలైనప్పుడు మోటర్ పెట్టుకొని పొలాలు పారించుకుంటున్నాం. ఇప్పుడు కాంగ్రెసోళ్లు చెప్పే 3 గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం చేయడమంటే రైతులు నిండా మునగడమే. మళ్లీ బావుల దగ్గర జాగారాలు చేయాల్సిందే. పిచ్చిమాటలు మాట్లాడుతున్న కాంగ్రెసోళ్లకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతాం. 24 గంటల కరెంట్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతు పలుకుతాం.

–గట్టు భిక్షం, దుబ్బాక, రామన్నపేట

### కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలే..

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రైతులను మభ్యపెడుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఎండ్లు పరిపాలించింది. రైతులను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. రైతు సంక్షేమానికి ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పాలనలోనే రైతులు అప్పుల పాలయ్యారు. ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఎరువులు, విత్తనాల కోసం గోసపడ్డాం. ఇప్పుడేమో రైతులకు 3 గంటల కరెంటు సరిపోతదని, 10 హెచ్‌పీ మోటర్లు వాడాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కర్మగాలి కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవు. రైతులంతా 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఉండాలి.

–ఆశయ్య, రైతు, శారాజీపేట, ఆలేరు రూరల్



### 10హెచ్‌పీ మోటర్లతో ట్రాన్స్‌ఫార్మర్లు పేల్తయ్

ఓట్లు దండుకుందామనే ఆలోచనతో కాంగ్రెసోళ్లు రైతులకు 3 గంటల కరెంటు చాలని, 10హెచ్‌పీ మోటర్లు వాడాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు. కాంగ్రెస్ నాకులు మాయమాటలు చెబితే వినడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరు. గతంలో వారి పాలనలో కరెంట్ పరిస్థితి ఎలా ఉండేదో ప్రజలంతా కండ్లారా చూసిండ్రు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తుంటే చూసి ఓర్వలేక కాంగ్రెస్ దొంగనాటకం ఆడుతుంది. 3 గంటల కరెంటు ఏ మూలకు సరిపోదు. 10 హెచ్‌పీ మోటర్లతో కరెంటు లోడు పడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే ప్రమాదం ఉంది. 24 గంటల కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కే రైతులంతా అండగా ఉండాలి.

–సోలిపురం ఉపేందర్‌రెడ్డి, రైతు, మోదుగుకుంట, ఆత్మకూరు(ఎం)



# ధరణి తీసేస్తే.. భూములు బీడే...

రికార్డులన్నీ అస్తవ్యస్తం..

కాంగ్రెస్ తీరుపై రైతన్నల ఆగ్రహం

రైతుల భూములకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో భూములపై రైతులకు సర్వహక్కులు సమకూరాయి. అలాంటిది కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని ఆ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి పాలనలో కాంగ్రెస్ హయాంలో పటేల్, పట్వారీ వ్యవస్థతో పడిన కష్టాలు చాలని, మళ్లీ అలాంటి ఇబ్బందులు పడలేమని పేర్కొంటున్నారు. భూ రికార్డుల తప్పిదాలతో నిత్యం కొట్లాటలు, కేసులతో పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగి అలిసిపోయామని, మళ్లీ కాంగ్రెస్ వస్తే ఎనుకటి రోజుల మాదిరి ఆ బాధలు పడలేమని చెప్తున్నారు. ధరణి పోర్టల్‌తో భద్రంగా ఉన్న భూములను మాయం చేయాలని చూసే కాంగ్రెసోళ్లకు ఓటుతోనే బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నారు.



ధరణి
తెలంగాణ ప్రభుత్వం

### ధరణి తీసేస్తామనే కాంగ్రెస్‌ను దరి చేరనీయం

సీఎం కేసీఆర్ ధరణి తెచ్చినంకనే రిజిస్ట్రేషన్లు సులభతరం అయ్యాయి. గతంలో భూములు కొనాలన్నా, అమ్మాలన్నా రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. పట్వారీలు ఇష్టారాజ్యంగా లంచాలు తీసుకొని ఒకరి భూమిని మరొకరి పేరున మార్చెటోళ్లు. భూమి మా పేరునే ఉందని అనుకునే లోపే వేరేవాళ్ల పేరుపైకి మారేది. మళ్లీ భూమిని సవరించుకునేందుకు లంచాలు ఇచ్చి పట్వారీల చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉండేది. కానీ, తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని కాంగ్రెస్ నాయకుల మాట్లాడుతుండ్రు. రైతుల పాలిట శనిలా దాపురించాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులకు వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి రైతుల దరి చేరకుండా చేద్దాం.

–జేరిపోతుల మాతయ్య, దత్తాయపల్లి, తుర్కపల్లి



### మళ్లీ తప్పుడు రికార్డులకు ఆస్కారం..

భూ రికార్డుల నిర్వహణలో అవకతవకలకు ఆస్కారం లేకుండా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ఎంతో బాగుంది. స్థానికంగా తాసీల్దార్ కార్యాలయంలో నిమిషాల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అలాంటి ధరణిని కాంగ్రెసోళ్లు రద్దు చేస్తామనడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తే మళ్లీ తప్పుడు రికార్డులు పెరిగిపోతాయి. దాంతో మళ్లీ పాతరోజుల మాదిరిగానే రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాంగ్రెస్ పాలనలో పటేల్, పట్వారీ వ్యవస్థతో ఎన్నో ఇబ్బందులకు గురైన రైతులం మళ్లీ ఆ బాధలు పడలేం. ధరణి రద్దు ఆలోచనను మార్చుకోవాలి. లేకుంటే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతాం.

–సామల సత్తిరెడ్డి, రైతు, భువనగిరి అర్బన్



### కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెబుతాం



స్వరాష్ట్రంలో వ్యవసాయం పండుగలా చేసుకుంటూ సంతోషంగా బతుకుతున్న రైతుల నోట్లో మట్టికొట్టాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తున్నది. తాము అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ధరణి తీసేసి పట్వారీ వ్యవస్థను తీసుకొస్తే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. రైతులు దోపిడీకి గురి కావాల్సి వస్తుంది. గతంలో ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరున రాసేవారు. దాంతో భూ సమస్యలు తలెత్తేవి. కొట్లాటలు, కేసులు అయ్యేవి. ఇప్పుడు సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో ఎవరి భూమి వారి పేరున భద్రంగా ఉంది. అలాంటి ధరణిని తీసేస్తామని కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదు. వారికి రైతులంతా ఓటుతో బుద్ధి చెప్పి సీఎం కేసీఆర్‌కు మద్దతు పలుకాల్సిన అవసరం ఉంది.

–బండి పాండరి, రైతు, తూర్పుగూడెం, ఆలేరు రూరల్



### ధరణి లేకుంటే ఆగమయ్యేవాళ్లం

గతంలో పట్వారీ వ్యవస్థతో అనేక ఇబ్బందులు పడ్డాం. భూమి రికార్డులోకి ఎక్కించేందుకు ప్రతిరోజూ పట్వారీ చుట్టూ తిరగాల్సి వచ్చేది. సీఎం కేసీఆర్ పుణ్యమా అని ధరణి వచ్చాక మా భూమి మా పేరుపైకి వచ్చింది. లేకుంటే మా బతుకులు ఆగమయ్యేవి. ధరణి వల్ల లాభమే కానీ, నష్టం లేదు. కానీ, కాంగ్రెస్ నాయకులు రైతులకు ఉపయోగపడే ధరణిని తీసేస్తామనడం సరైంది కాదు. దాని విలువ అనుభవించిన వాళ్లకే తెలుసు. సీఎం కేసీఆర్ రైతులతోపాటు అందరికీ మంచి చేశాడు. ఈ విషయాన్ని అందరూ గుర్తించాలి. అంతకు ముందు ఉన్న ఏ ప్రభుత్వం ఈ విధంగా చేయలేదు.

–పగిళ్ల రవీందర్‌రెడ్డి, రైతు, ధర్మోజిగూడెం, చౌటుప్పల్



### ధరణి తీసేస్తే దళారీ రాజ్యమే..

రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యమే వస్తది. ఏదైనా భూ సమస్య తలెత్తితే పటేల్, పట్వారీలకు సలాం కొట్టాల్సి వస్తుంది. వారి ఇండ్ల చుట్టూ తిరగడంతోపాటు వాళ్లు అడిగినంత ఇచ్చుకునే పరిస్థితి దాపురిస్తది. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని సోయిలేని మాటలు మాట్లాడడం సరికాదు. కాంగ్రెసోళ్లను దరిదాపునకు కూడా రానీయకుండా ఊరి పొలిమేర దాటించాలి. సీఎం కేసీఆర్ సర్కారులో రిజిస్ట్రేషన్ చేసుకున్న పది నిమిషాల్లోనే పట్టా కాగితాలు చేతిలో పెడుతున్నారు. పది రోజుల్లోనే పోస్ట్‌మెన్ పట్టాదారు పాస్ పుస్తకం ఇంటికే తెచ్చి ఇస్తుండు. రైతులంతా కేసీఆర్ తీసుకున్న మంచి నిర్ణయంతో ఎంతో భరోసాతో ఉన్నరు. వచ్చే ఎన్నికల్లో ఆయనకే మళ్లీ పట్టం కట్టి మన భూములు ఆగం కాకుండా కాపాడుకుందాం.

–చెప్యాల యాదగిరి, కొత్తజాల, రాజాపేట